డిసిసి ద్వారా పదోన్నతులు కల్పించాలి సీఎంకు అధ్యాపకురాలు వినతి

విశాలాంధ్ర-పులివెందుల: డిసిసి ద్వారా తమకు పదోన్నతులు కల్పించాలని ఉత్తమ అవార్డు గ్రహీత అధ్యాపకురాలు డాక్టర్ నాగేంద్రమ్మ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి విన్నవించారు. వైయస్సార్ జిల్లా పులివెందుల పర్యటన నిమిత్తం స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రారంభోత్సవం సందర్భం గా విచ్చేసిన జగన్ కు అధ్యాపకుల సమస్యలను వివరించారు. డాక్టర్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ తాము గత పది సంవత్సరాలుగా జూనియర్ అధ్యాపకుల నుంచి డిగ్రీ కళాశాల వరకు విధులు నిర్వహిస్తున్నామన్నారు. పదోన్నతుల కోసం పదేపదే అధికారుల చుట్టూ తిరగడం వల్ల విద్యార్థులకు పాఠాలు బోధించాలంటే కష్టంగా ఉందన్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాగేంద్రమ్మ వెల్లడించారు. ముఖ్యమంత్రి స్పందన వల్ల చాలా కాలంగా ఎదురు చూస్తున్నా తమ ఆకాక్షాంక్షలు నెరవేరుతాయని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు.

రైళ్లు నిలుపుదల చేయాలి-టీడీపీ

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం లోని రైల్వే స్టేషన్ నందు బ్రిటిష్ కాలం నుండి ప్యాసెంజర్ రైళ్లు అన్ని నిలిపి రైలుకు నీరు నింపే వారు. నీటి వసతి పుష్కలంగా ఉండడంతో ప్రతి రైలు ఆపడంతో ప్రయాణికుల అవసరాలు తీరేవి. దీనితో రైలులో ప్రయాణం చేయడానికి కూడా అనువుగా ఉండడంతో ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండడం తో రైల్వే ఆదాయం కూడా బాగా ఉండేది. కరోనా కాలంలో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి. రైళ్ళ పునరుద్ధరణ తరువాత రైళ్లు నిలపకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు పేర్కొన్నారు. గతంలో నిలుపుదల చేసే ప్రతి రైలు ఆపాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మేనేజర్ సత్య శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం పైన చాలా సార్లు అధికారులకు అఖిల పక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశా మని, నిరసనలు, నిరాహార దీక్షలు చేశామని వివరించారు. అధికారులు మాత్రం పరిశీలిస్తామని చెప్పుతున్నారే తప్ప న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. వెంటనే రైలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముని అంజనేయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దీపావళిపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం లోని ప్రశాంతినగర్ సచివాలయంలో శుక్రవారం స్వచ్ఛ దీపావళిపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ దీవాలి- శుభ దీవాళి కార్యక్రమంలో భాగంగా దీపావళి దీపాల పండుగ అని ,గ్రీన్ క్రాకర్స్ వాడాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడము అని, క్లీన్ అండ్ గ్రీన్ దీపావళి జరుపుకుం టామని, శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం చేయమని, పర్యావరణ అనుకూల స్థానిక ఉత్పత్తులు ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశామన్నారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, కమిషనర్ వివి నరసింహారెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిల్లర్లు కమలమ్మ, కిషోర్,, భార్గవి, రమణ, ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక శివాలయంలో శుక్రవారం అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొండూరు మండలం ఆర్ తుమ్మలపల్లెకు చెందిన సర్పంచు గజ్జల అనూష మహేశ్వర్‌రెడ్డి కుమార్తె గంగావర్ధిక పుట్టినరోజును పురస్కరించుకుని సుమారు 600 మందికి పైగా భక్తులకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనూష మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా తమ కుమార్తె పుట్టినరోజున ఏదో ఒక సామాజిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుంటామన్నారు. ఈ క్రమంలో ఈ దఫా అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప భక్తులందరూ కేరళ రాష్ట్రంలోని మణికంఠ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.

పీహెచ్‌సీలను సందర్శించిన జిల్లా అధికారి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం జిల్లా కుష్టు వ్యాధి, టీబీ, హెచ్ఐవీ పర్యవేక్షకులు డా.ఎస్.రవిబాబు సందర్శించారు. ఈయన కమలా పురం లోని పీహెచ్‌సీని సందర్శించిన పిదప ఇక్కడికి చేరుకున్నారు. ఇటీవల ముగిసిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా సిఫారసు చేయబడిన రోగుల వివరాలను ఇక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు పొందిన వారి వివరాల ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలను పరిశీలించారు. రవిబాబు మాట్లాడుతూ ఎర్రగుంట్ల అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఇప్పటి వరకు 20 మంది కుష్టువ్యాధిగ్రస్తులు ఉండగా ప్రస్తుతం మరో 8 కేసులు కొత్తగా నమోదైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డా.మనో హర్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు శ్రీనాథ్‌రెడ్డి, డీపీఎంఓ వీరభద్రయ్య, ఎంపిహెచ్ఇఓ రవిశంకర్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు, ఫార్మసిస్టు సుభాష్ పాల్గొన్నారు.

మౌలానా ఎడ్యుకేషన్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విజయవాడలోని భవానిపురం, హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యాలయంలో భారతదేశం ప్రప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు, జాతీయ విద్య దినోత్సవం శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మరియు సెక్రటరీ షేక్ మస్తాన్ వలి వైయస్సార్ జిల్లా, కడప నగరానికి చెందిన మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్‌ను ఘనంగా సన్మానించి, ప్రశంసపత్రంను అందజేసి, ప్రత్యేకముగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, సెక్రటరీ షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ చిన్ననాటి నుండే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రత్యేకముగా కడప నుండి న్యూఢిల్లీ వరకు సామాజిక సేవల పై సైకిల్ సాహసయాత్ర చేసి, అలాగే మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ను స్థాపించి అన్ని విధాలుగా సేవలందిస్తున్న మౌలానా సొసైటీ అధ్యక్షుడు షబ్బీర్ సేవలు ప్రశంసనీయ మన్నారు. గత 20 సంవత్సరాల నుండి షబ్బీర్ అందిస్తున్న సేవలు యువతకు ఆదర్శనీయమన్నారు. యువత సమాజంలో ఉన్నత సేవలు అందించి, తల్లిదండ్రులకు భారతదేశానికి మంచి పేరు తీసుకోరావాలన్నారు.

కార్యక్రమాల విజయవంతానికి సమాలోచనలు

సూపర్ 6 హామీలపై అవగాహన-ప్రమాణపత్రాలను ప్రతి ఇంటికి చేర్చాలి
శ్రేణులకు 'భూపేష్' దిశానిర్దేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండల పార్టీ శ్రేణులతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి శుక్రవారం ముద్దనూరులోని పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాల విజయవంతానికి భూపేష్ సమాలోచనలు జరిపారు. పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్6 హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం తో పాటు బాబు షూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని వాడవాడ లా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కార్యోన్ముఖులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్‌కు గ్యారెంటీలోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా నిబంధనలు విధించకుండా అమలు చేయడం ద్వారా రాష్ట్రాభివృద్ధి, పురోగతికి పార్టీ పునరంకితం అవుతుందన్న అంశాన్ని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. అధినేత చంద్రబాబు పేరిట ప్రచురితమైన ప్రతిజ్ఞా కరపత్రాన్ని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యతను సదరు పార్టీ బాధ్యులు సంపూర్ణంగా జయప్రదం చేయాలని భూపేష్ కోరారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని ఖండిస్తూ సిపిఐ నిరసన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : నేడు పాలస్తీనా పై జరుగుతున్న దాడులకు అమెరికా సామ్రాజ్యవాదులే కారణమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య పేర్కొన్నారు.నేడు పుట్టపర్తి సెంటర్లో సిపిఐ ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పాలస్తినాకు మద్దతుగా జరిగిన నిరసన కార్యక్రమంలో రామయ్య మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన నాటికి పాలస్తీనా బ్రిటిష్ నియంత్ర లోనికి పోయిందన్నారు. 1917 వ సంవత్సరంలో అథర్ బల్ఫార్ పాలస్తీనాను యూ దుల హెూమ్ ల్యాండ్ గా గుర్తించాలని లేఖ రాయడం అందుకు బ్రిటిష్ గవర్నమెంట్ బహిరంగంగా దానికి అనుగుణంగా ప్రతిన పూనడం పాలస్తీనా అరబ్బుల పట్ల శాపంగా మారిందని ఆయన అన్నారు. ఈనాడు కూడా సామ్రాజ్యవాదులు ఇజ్రాయిల్ వారిని సమర్థిస్తున్నారంటే దీనికి కారణం అది గతంలో ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యూహాలే అని ఆయన అన్నారు. 1923 నుండి 1948 వరకు సామ్రాజ్య దేశాలు పాలస్తీనా పై దాడులు చేస్తూ వేల సంఖ్యలో ప్రాణాలు బలి కొనడంతో లక్షల సంఖ్యలో కాందిసీకులు అయ్యారన్నారు. 1917 నాడు 90% ప్రజలు 1948 నాటికి వాళ్ళ సొంత గడ్డలో కాందిశీకులుగా అయ్యారని, ఎక్కువమంది ఏ రకమైన మద్దతు లేకపోవడంతో ఉగ్రవాద సంస్థలుగా పుట్టుకొచ్చాయని అందు కారణం సామ్రాజ్య వాద దేశాలే కానీ పాలస్తీన ప్రజలు కాదని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను విభజన చేయాలని చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ 1936 1939 వరకు జరిగిన యుద్ధంలో అనేకమంది పాలస్తీయంలో మరణించడంతో పాటు లక్షల సంఖ్యలో ఇక్కడికెక్కడో తలదాచుకునే పరిస్థితిని సామ్రాజ్య దేశాలు సృష్టించాయని ఆయన అన్నారు మైనార్టీ నాయకుడు ఎస్ఎస్ మెహిద్దీన్ మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం అనేకమంది అనేక దారుల్లో వారి పోరాట పంథాను పంచుకుంటారని గాంధీ మహాత్ముడు అహింసా మార్గం పంచుకోగా, భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్ అందుకు భిన్నమైన మార్గాలను ఎంచుకున్నారని ఈనాడు మనదేశంలో భగత్ సింగ్ కానీ సుభాష్ చంద్రబోస్ ను గాని ఉగ్రవాదులు అనే ధైర్యం ఎవరికైనా, ఏ రాజకీయ పార్టీలకైనా ఉందా అని ప్రశ్నించార. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు డి.శివారెడ్డి,హరి, చంద్రశేఖర్, ప్రమీల, రామకృష్ణ, జింక గురుస్వామి, మీరావలి, షరీఫ్ సిపిఎం నాయకులు సత్యం, కవి రచయితయి ఎస్పీ మహమ్మద్, ఏఐవైఎఫ్ నాయకులు దస్తగిరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జోన్-పరిధిలో స్టాఫ్ నర్సులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో స్టాఫ్ నర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగిందని రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారి శుక్రవారం 'విశాలాంధ్ర'తో మాట్లాడుతూ తెలిపారు. వారు మాట్లాడుతూ 94 మంది గాను 56 మంది స్టాఫ్ నర్సు పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌లో మిగతా స్టాఫ్ నర్సులు ముందు నోటిఫికేషన్ కౌన్సెలింగ్‌లో ఉద్యోగాలు పొందారు కాబట్టి ఈ నోటిఫికేషన్ కౌన్సెలిం గ్‌లో ఆ స్టాఫ్ నర్సులు అనర్హులుగా ప్రకటించాము. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలోని స్టాఫ్ నర్స్ లకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్లు అతావుల్లా, బత్తినయ్య, వనీసా, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుస్వామిశర్మ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజలకు అత్యంత సన్నిహితుడు సుపరిచితుడు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయ ఆస్థాన పురోహితుడు ఏలేశ్వరం గురుస్వామి శర్మ గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య సేవలు అందించుకొని సురక్షితంగా తన ఇంటికి రావడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి, రాజంపేట పార్లమెంట్ జనసేన అధ్యక్షుడు సయ్యద్. మకరం చాంద్ తమ పార్టీ కార్యకర్తల నుంచి సమాచారం తెలుసుకొని శుక్రవారం పురోహితుడు ఏలేశ్వరం. గురు స్వామి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆయన పురోహితుని స్వగృహంలో మాట్లాడుతూ నిత్యము భగవంతుని సేవలో తరిస్తూ రెండు మండలాల ప్రజల యొక్క యోగక్షే మాలు పూజల ద్వారా భగవంతునికి తెలియజేస్తూ ఆయురారోగ్యాల తో ఉండాలం టూ కోరుకుంటూ ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజల పూజా కార్యక్రమాల్లో అందు బాటులో ఉంటూ తనదైన శైలిలో విశేష సేవలు అందిస్తున్న గురుస్వామి భగవం తుని,ప్రజల ఆశీర్వాదాలతో తొందరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని సంపూ ర్ణ ఆయుష్షుతో మరలా ప్రజా సేవ చేయాలని మనసారా భగవంతున్ని ప్రార్థించడం జరిగింది. అంతే కాకుండా తమ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పటికీ తోడుగా నిలు స్తుందని గురుస్వామి కుటుంబీకులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలుకూరి శంకర్, నగర అధ్యక్షుడు, గోపాల్, మధు స్వామి, సన్న పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించి న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నా భూమిని సర్వే చేయించి, నాకు సర్వే రిపోర్టు ఇవ్వాలని తనకు న్యాయం చేయాలని కాల వీరబ్రహ్మం కలెక్టర్ ను కోరారు.ఆయన తెలిపిన కథనం మేరకు కడప జిల్లా కాజీపేట మండలం అప్పనపల్లి పంచాయతీ రంగాపురం గ్రామానికి చెందిన కాల వీరబ్రహ్మం కు పత్తూరు రెవెన్యూ పొలంలో 1142/1 సర్వే నెంబర్లు 40 సెంట్లు విస్తీర్ణం స్థలం ఉన్నది.చలానా కట్టి సర్వే చేయమని ఆరు నెలలు పూర్తి అయినా కూడా సర్వే చేయించకుండా ఇబ్బంది పెడుతున్నారు. స్పందనలో మూడుసార్లు పిటిషన్ పెట్టినప్పటికీ, స్పందన పిటిషన్ క్లోజ్ చేయడమే తప్ప తన సమస్య పరిష్కారం కాలేదని వీరబ్రహ్మం ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేసి విస్తీర్ణం చూపమంటే తనపైనే రిటర్న్ కంప్లైంట్ పెట్టి, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తనను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కనుక వెంటనే కలెక్టర్ చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా రాష్ట్రానికి 'జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగసముద్రం సచివాలయం-లో ఆంధ్ర రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అన్న కార్యక్రమము నిర్వహించి వాలంటీర్లకు గృహసారథులకు అవసరమైన సామాగ్రి అందించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. రంగసముద్రం గ్రామ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బద్వేల్ నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్న జగనన్నే మళ్లీ ఆంధ్ర రాష్ట్రానికి కావాలి అని తెలిపారు. పలు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి 5 మెడికల్ కాలేజీలను ఆల్రెడీ ప్రారంభం చేసి సుందరీకరిస్తూ సకల సదుపాయాలతో వైద్య విద్యపై తను చూపిస్తున్న తపన కోసం ఆంధ్ర రాష్ట్రానికి జగన్ కావాలన్నారు. ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సచివా లయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే అన్ని సదుపాయాలను తీసుకెళ్తున్న జగనన్నే ఏపీకి కావాలని తెలియజేశారు. మండల ఉపాధ్యక్షులు సి.బాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ రంగసముద్రం టు సచివాలయానికి సంబంధించి డైరెక్ట్‌గా ఇండైరెక్టుగా సంక్షేమానికి మరియు అభివృద్ధి కోసం ఇప్పటివరకు 35 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అంతేకాక రంగసముద్రం, కమ్మవారిపల్లె, నర్సింగ్ పల్లెలు కలుపుతూ ఒక రోడ్డును కూడా వేయడం జరిగిందని పేద ప్రజానీకం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జగనే ఆంధ్ర రాష్ట్రానికి కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, ఉప మండల అధ్యక్షులు రాజశేఖర్, ఎంపీటీసీలు కల్వకూరి రమణ, మహబూబ్ పీరా, జల్లి చంద్రయుడు, రుద్రవరం ప్రసాద్, కన్వీనర్ ఇండ్ల రాధా, చాపాటి నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాటేసిన కరువు - రైతు బతుకు బరువు



విశాలాంధ్ర-పులివెందుల: ఎండి బీళ్లు.. నెర్రెలు చీలిన నేలలు, బక్కచిక్కిన పశువులు..ఇవన్నీ కనిపిస్తే కచ్చితంగా కరువు వచ్చినట్లేనని రైతులు భావిస్తారు. ఈ ఏడాది అన్నదాతను కరువు రక్కసి కాటేసింది. ఏమూల దాగి ఉందో పిలువని పేరంటంలా రైతు ముంగిట తిష్టవేసింది. కరువు వస్తుందని ఏ ఒక్క రైతు కూడా కలలో ఊహించలేదు. కరువు రానే వచ్చింది. కరువు సాయం అందించడమే తరువాయి. అన్నదాతను ప్రకృతి వైపరీత్యాలు ఏదో ఒక రూపంలో వెంటాడుతూనే ఉన్నాయి. ఏ పంట వేసినా దిగుబడి సకాలంలో సక్రమంగా ఇళ్లు చేరుతుందన్న నమ్మకం కూడా రైతుల్లో సన్నగిల్లిపోయింది. తెగుళ్లు, చీడలు, అతివృష్టి, అనావృష్టి ఇవన్నీ చాలవన్నట్లు కరువు కూడా వెంటాడుతుండటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ ఏడాది అటు ఖరీఫ్ ఇటు రబీ రెండు సీజన్లు రైతును నష్టాలను తెచ్చిపెట్టాయి. ఆదుకోవాల్సి రుతుపవనాలు ఉసురుమనిపించడంతో అన్నదాతకు దిక్కుతెలియని పరిస్థితి ఎదురైంది. నైరుతీ రుతుపవనాలు అనుకుంటే ఈశాన్య రుతుపవనాలు కూడా ఉసురు మనిపించాయి. ఎండాకాలంలో వానలు వానాకాలంలో ఎండలు కాస్తున్నాయి. ఖరీఫ్‌లో ఎన్నో ఆశలు నింపుకుని సాగు చేసిన వేరుశనగ పంట వర్షాభావ పరిస్థితుల కారణంగా బొందుకే పరిమితమైంది. అదే సీజన్‌లో సాగు చేసిన పత్తి పంట కూడా వర్షాభావ పరిస్థితులకు తోడు ఎరనక్క తెగులు సోకడంతో దిగుబడి నిరాశపరచిందని రైతులు చెబుతున్నారు. ఖరీఫ్ కష్టాలు, నష్టాలు తెచ్చిపెట్టినా రబీలో గట్టెక్కుదామనుకున్న రైతుల ఆశలు ఆవిరయ్యాయి. కరువు పరిస్థితులు రైతులను కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. ఇక ఏ విధంగా కుటుంబాన్ని రైతు నెగ్గుకురాగలడో అర్థంకాని పరిస్థితి ఎదురైంది. రబీ సీజన్‌లో పప్పుశనగ సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీపై విత్తన శనగలను పంపిణీ చేసింది. అలాగే రైతులకు అవసరమైన ఎరువులను కూడా ఆయా గ్రామాల పరిధిలోని రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచింది. ఇంత సాయం అందించినా కరువు రక్కసి మాత్రం కాటేసింది. ఇక ప్రభుత్వ సాయమే శరణ్యమని రైతులు చెబుతున్నారు. విపక్ష నేతలు కూడా కరువు సాయం అందించాలంటూ విమర్శలకు పదునుపెట్టారు. ఎవరెన్ని విమర్శలు చేసినా చేయకపోయినా కరువు రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం స్పందించి వెంటనే కడప జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. అలాగే కరువు దిశగా పంట రుణాలను రద్దు చేసి తిరిగి వడ్డీ లేని రుణాలు లేదా దీర్ఘకాలిక రుణాలు అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అదే విధంగా తదుపరి సాగుకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందిస్తే కాస్త ఊరట కలుగుతుందని రైతులు చెబుతున్నారు. ముఖ్యంగా కరెంటు చార్జీలు కూడా మాఫీ చేయాల్సిన అవసరం ఉందని రైతులు వెల్లడించారు. ఆ దిశగా అన్ని విధాలా దెబ్బతిన్న రైతుకు తదుపరి పంట సాగుకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందిస్తే కాస్త ఊరట కలుగుతుంది. అలాగే పంట రుణాలు కూడా రద్దు చేస్తే కరువు రైతుకు ఉపశమనం కలుగుతుంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు, అధికారపార్టీ నాయకులు ప్రత్యేక చొరవ చూపాలని రైతాంగం విజ్ఞప్తిచేస్తోంది.

మహిళా డెయిరీ వినియోగంలోకి వచ్చేటప్పుడు?

విశాలాంధ్ర -చెన్నూరు : మండలంలోని కనపర్తి గ్రామంలో నిర్మించిన ఏకైక మహిళ డెయిరీ వినియోగంలోకి ఎప్పుడు తెస్తారని ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగనన్న పాలవెల్లి పేరుతో 14.50 లక్షలతో మహిళ డయిరీ ఏర్పాటు చేశారు. డైరీ నిర్మాణ భవనం పూర్తి చేసి దాదాపు ఏడాది కాలం కావస్తున్న ఇంతవరకు ఎందుకు వినియోగం లోకి తేలేదని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బలిసింగాయపల్లి పంచాయతీతో పాటు కనపర్తి గ్రామాలు సమీపంలోనే అరకు కిలోమీటర్ల దూరంలో బైనపల్లి గ్రామం పంచాయతీ ఉంది. ఈ మూడు గ్రామాల్లో పాడి పశువులు ఎక్కువగానే ఉన్నాయి. ఈ గ్రామాల నుంచి పాలన సేకరించి మహిళ డైరీ ద్వారా పంపించి ప్రజలకు అంతో ఇంతో లాభం అందిస్తామన్న ఆలోచన మంచిదే కానీ డైలీ కట్టడమే తప్ప దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది ఇంతవరకు డైరీలో ఏర్పాటు చేయాల్సిన కూలింగ్ మిషన్లు ఇతర ఎంత సామాగ్రి ఏర్పాటు చేయలేదు కేవలం అలంకారప్రాయంగా మాత్రమే మహిళా డైరీ ఉండిపోయింది. మండలం మొత్తం మీద 9 సచివాలయాల్లో ఒక కనపర్తి లో మాత్రమే డైరీ భవనాన్ని ఏర్పాటు చేసిన అది కూడా నిరుపయోగంగా ఉండటంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఎందుకు కట్టారో ఎందుకు ఉపయోగం లేదు తేలేదో ఉపయోగంలోకి తెస్తారా లేదా ఒకవేళ ఉపయోగించాలి అనుకుంటే ఎప్పుడు ఉపయోగంలోకి తెస్తారన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారుల స్పందించి కట్టిన భవనానికి సార్థకత ఇస్తారా లేక వదిలేస్తారా అన్నది అటు ప్రజాప్రతినిధులు ఇక అధికారులు చెప్పాల్సి ఉంది. ఈ విషయమై పశువైద్యాధికారి ఉపేంద్రను అడుగ్గా కనపర్తితో పాటు బైనపల్లిలో కూడా మహిళ డైరీ భవనం నిర్మిస్తున్నామన్నారు అయితే అది పూర్తి కాలేదని ఇక్కడ మాత్రం భవనం పూర్తయింది అన్నారు. యంత్రాలు వచ్చిన తర్వాత ప్రారంభించే అవకాశం ఉందన్నారు అంతేకాక రైతులకు ఈ కేంద్రం ద్వారా పాల గిట్టుబాటు ధర ఉండేటట్లు చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది అయితే ఏ విషయం అయినా త్వరలో తెలుస్తుంది అన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ప్రజలు భాసటగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని మాలేపాడు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును గుర్తించి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నా శీను, గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ, ఎంపీడీఓ రంతుల్లయ్య, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్టీపిపి పేరు డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపిపిగా మార్చడం ఆనందకరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : ఆర్టీపిపి పేరు డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపిపిగా మార్చడం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి రమణారెడ్డి కుటుంబానికి ఆనందకరమని ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి, ప్రొద్దుటూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు మల్లెల రాజారామ్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక వారి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లాలో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ పేరును ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి పేరుతో కలిపి డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపిపిగా నామకరణం చేయడం ఆనందకరమని, ఇందుకు సంబంధించిన జీఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రామచంద్రయ్య, రమేష్ యాదవ్, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, సహకరించిన అజయ్ కల్లెం, ధనుంజయ రెడ్డి, తదితరులకు ఎంవిఆర్ కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమ ప్రాంతం పైన ఎంవిఆర్‌కు ఎంత ప్రేమో ఇక్కడి ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. రాయలసీమ అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు ఎంవిఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ప్రచార రథంపై తిరుగుతూ పోరాడారని, ఇందుకు గాను అప్పటి ప్రభుత్వం కలమల్ల వద్ద అర్టీపిపి ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్టీపిపి ద్వారా ప్రత్యక్షంగా 3500 మందికి, ఫ్లయాష్ బ్రిక్స్ పరిశ్రమలు, ట్రాన్స్పోర్ట్ ద్వారా పరోక్షంగా వందలాది మందికి ఉపాధి లభించిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీపిపికి ఎంవిఆర్ ఆర్టీపిపి గా నామకరణం చేయడం రాయలసీమ ప్రజలకు గర్వకారణం అన్నారు.

నాలుగు ముస్లిం మైనార్టీ షాదీ ఖానాలు మంజూరు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఉత్తమ రెడ్డి నాయకు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేసిందని ఆయన తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా కమలాపురం మండలంలోని కోగటం గ్రామం. చెన్నూరు పెండ్లిమర్రి. సీకే దీన్నే. మండలాలకు మండలానికి ఒక్కటి చొప్పున నాలుగు ముస్లిం మైనార్టీ షాదీ ఖాన్‌లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు. నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో మౌజన్లు, ఇమామ్‌లకు వేతనాలు అందిస్తుందన్నారు. అనంతరం నగర వైస్ చైర్మన్ మొహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ రూ.20 లక్షలతో నగరంలో షాదీ ఖాన్‌లో అదనపు గదులను నిర్మించడం జరిగిందన్నారు. ముస్లింల అభివృద్ధికి పాటుపడుతున్న కమలాపురం శాసన సభ్యుడు పి.రవిరెడ్డి కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డికి ముస్లింల తరపున కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి నగర పంచాయతీ కో-ఆపరేటర్ సభ్యుడు పైజుల్ ఇర్ఫాన్ భాష జిల్లా వర్క్ బోర్డు సభ్యుడు షావలి మార్కెట్ యాడ్ సభ్యుడు మర్రి సుబ్బన్న యాదవ్ మాజీ జెడ్పిటిసి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-సిద్ధవటం : స్థానిక సిద్ధవటం మేజర్ గ్రామ పంచాయతీ బ్రాహ్మణ వీధి నందు ఉన్న సాయి హై స్కూల్ నందు ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బ య్య మాట్లాడుతూ పూర్వం నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు, వాడి నుండి ప్రజలను విడిపించడానికి శ్రీకృష్ణుడు మరియు సత్యభామ ఇద్దరు నరకాసురుడితో యుద్ధం చేసి వాడిని సంహరించడం ద్వారా అక్కడున్నటు వంటి ప్రజలు ఎంతో సంతోషంగా ఈ వేడుకను జరుపుకోవడం జరుగు తుంది అంటే చెడు నుండి మంచి ఎప్పుడైనా విజయాన్ని సాధిస్తుందని దీని అర్థం.కాబట్టి పిల్లలైన మీరు కూడా ఎప్పుడూ మంచి నడవడికను అలవాటు చేసుకోవాలి కానీ చెడు నడవడికను అలవాటు చేసుకుంటే ఎప్పటికైనా అపజయాన్ని పొందుతారు. కాబట్టి చెడు పైన మంచి విజయానికి గుర్తుగా ఈ వేడుకను ప్రతి సంవత్సరం మనము గుర్తు చేసుకుంటూ జరుపుకోవడం జరుగుతుంది. అలాగే సిద్ధవట గ్రామ ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. చివరగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ సంతోషంగా టపాసులు పేల్చి ఈ వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రేవతి దేవి పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : పేదలను సంపన్నులను చేయడమే తెలుగు దేశంపార్టీ ధ్యేయంగా ప్రకటించిన ముందస్తు మానిఫెస్టోను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికలలో చంద్రబాబుకి ఓట్లను వేసి ముఖ్యమంత్రిని చేయాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాషా, బూన్, డిపో షఫీ, ఖదీర్, ముస్తఫా, నజీర్ గఫార్ యస్ యం బాషా కరీముల్లా టప్పా ఇలియాస్ జిలాన్ మహబూబ్ బాషా ఆరిఫ్ ఇంజా లక్ష్మిరెడ్డి రవి, లక్ష్మీపేట మాజీ ఎంపిపి గురివిరెడ్డి, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి,మచ్చా గంగాధర్ రెడ్డి అర్కటవేముల ఉపసర్పంచ్ మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు తలారిపుల్లయ్య ఎర్రన్న పాములేటి నరసింహులు శెట్టిపల్లె భాస్కర్ రెడ్డి రేగళ్లపల్లె భాస్కర్ రెడ్డి గూడా మల్లిఖార్జున చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నారే ప్రతాపరెడ్డి కాటిరెడ్డి గురివిరెడ్డి రాజుపాలెం సంజీవరెడ్డి మేస్త్రీ బాషా నాగరాజు పరమేష్ ఇనాయతుల్లా సాకం నాగేశ్వర్ రెడ్డి జిసి పుల్లయ్య దేవిరెడ్డి జయరామిరెడ్డి శివారెడ్డి రిటైర్డ్ డిఇ చీమల వీరుడు గోపిరెడ్డి రాజశేఖరరెడ్డి, వీరుడు మార్తల రఘునాథరెడ్డి, దస్తగిరి, గండ్లూరు రమణ, వెంకటస్వామి పాల్గొన్నారు.

మాచుపల్లి గ్రామ సచివాలయంలో సామాజిక తనిఖీ గ్రామ సభ

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ పనులు తనిఖీల్లో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి విజయ భాస్కర్ రెడ్డి ఏపీవో నరసింహులు, డిఆర్పి అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్, శశికళ పాల్గొన్నారు. డిఆర్పి అనిల్ మాట్లాడుతూ మాచుపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి కూలీలకు కొంతమందికి సంతకాలు లేకుండానే డబ్బులు చెల్లించారని ఇవన్నీ సమగ్రమైన విచారణ ఈనెల 15వ తేదీన జరిగే ప్రజా వేదిక నందుచర్చిస్తామని తెలియజేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ జిల్లా

17 నుండి మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు నవంబర్ 17, 18, 19 తేదీలలో నంద్యాలలో 17వ తేదీ మహా ప్రదర్శన బహిరంగ సభ 18, 19 ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, ఈ మహాసభలకు కడప జిల్లా నుండి 500 మంది మహిళలు హాజరవుతారని మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బషీరున్నిసా, నాయకురాలు ఎస్.విజయలక్ష్మిలు తెలిపారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా స్వేచ్ఛ సమానత్వము కోసం మహిళల స్థితిగతుల కోసం మార్పు కోసం మహిళా సమాఖ్య గత ఎనిమిది దశాబ్దాలుగా పోరాడుతున్నది చట్టసభల్లో 33% రిజర్వేషన్ కోసం పోరాడిన ఘనత మహిళా సమాఖ్యలే మహిళల కోసం చట్టాలు తేవడం కోసం అనేక పోరాటాలు చేస్తున్నదన్నారు. మద్యపాన నిషేధం కోసం అనేక పోరాటాలు చేస్తున్నదన్నారు. సమాచార చట్టం కోసం ఉపాధి హామీ కోసం పోరాటంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో నగర నాయకురాళ్లు మున్ని, సరస్వతి, గౌసియా, వెంకట సుబ్బమ్మ, సుగుణ, మల్లికా, చిట్టి, సరస్వతి, మబ్బుల పారి పాల్గొన్నారు.

ధ్వని, వాయు కాలుష్యాన్ని నివారిద్దాం

విశాలాంధ్ర - వల్లూరు : దీపావళి అంటే ధ్వని వాయు కాలుష్యం లేకుండా దీపాలు వెలిగించి జరుపుకోవడం చాలా బాగుంటుందని కడప పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వల్లూరు నందు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కాలుష్యం యంత్రమండలి శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ మోతతో కాకుండా దీపాలు వెలుగులో జరుపుకుందాం ధ్వని, వాయు కాలుష్యాన్ని నివారిద్దాం పర్యావరణాన్ని మనమందరం కాపాడుకుందాం అని కళాజాతర వారు ప్రజలకు చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా మాటల ద్వారా కళాబృందం వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏఈ అనిల్ కుమార్ రెడ్డి ,కళాజాతర బృందం సింగర్ వినోద్ కుమార్ ,దప్పు మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

చీనీకాయల క్రయవిక్రయాల నిలుపుదల

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మార్కెట్‌యార్డులో మూడు రోజుల పాటు చీనీకాయల క్రయవిక్రయాలను నిలుపుదల చేసినట్లు చైర్మన్ గోటూ రు చిన్నప్ప వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ 11,12,13 వరుసగా దీపావళి సెలవులు రావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. తిరిగి 14వ తేదీ చీనీకాలయల క్రయవిక్రయాలను పున:ప్రారంభిస్తామని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు సోదరులు, వ్యాపారులు గమనించాలని ఆయన కోరారు.

సీఎం జగన్‌ను కలిసిన కౌన్సిలర్ భార్గవి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్‌ను పట్టణ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ సికె లక్ష్మిభార్గవి కలుసుకున్నారు. వైఎస్సార్ జిల్లా పులివెందుల పర్యటన నిమిత్తం విచ్చేసిన సీఎంను స్థానిక శిల్పారామంలో కలుకుని అభివృద్ధి పనుల పురోగతిని వివరించినట్లు భార్గవి వెల్లడించారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ సంక్షేమ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించినట్లు కూడా సీఎం జగన్‌కు వివరించామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలందించాలని జగన్ తనకు సూచించినట్ల భార్గవి వెల్లడించారు.

స్వచ్ఛ దీపావళిపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దీపావళి పర్వదినం నేపథ్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి సారధ్యంలో స్వచ్ఛ దీపావళి-శుభ దీపావళి ఉద్యమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన నూతన భారతదేశ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు పండుగ రోజున మట్టి ప్రమిదలను, సహజ సిద్ధమైన రంగులతో కార్యక్రమాలను నిర్వహించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తిరస్కరిస్తామని, దీపావళి రోజున తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా స్వచ్ఛ దీపావళిని జయప్రదం చేయాలని చైర్మన్ హర్షవర్ధన్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, మెప్మా టీఎంసీ నాగేంద్రబాబు, ఆర్‌పీలు, సచివాలయాల శానిటరీ కార్యదర్శులు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

చీఫ్ సెక్రటరీ కృష్ణబాబును కలిసిన ఏపీ ఎన్జీవో నాయకులు

విశాలాంధ్ర -కడప : మంగళగిరి ఏపీ ఐజీసీ భవన్‌లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మొవ్వ తిరుమల కృష్ణబాబును రాష్ట్ర ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు కామ్రేడ్ బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకట శివారెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఆర్నెపల్లి రంగారావు, గుంటూరు జిల్లా పశ్చిమ కృష్ణా, తూర్పు కృష్ణా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్, ఎ. విద్యాసాగర్, ఉల్లి కృష్ణ, చోడగిరి శ్రీనివాస్, పశ్చిమ కృష్ణ, కార్యదర్శి యం.డి.ఇక్బాల్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా మెడికల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందించారు. వీరి సమస్యలపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు సానుకూలంగా స్పందించారు.

సీఎంచే గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర -కడప : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బోతున్నారు. ఇందులో భాగంగా వైఎస్ఆర్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ను వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, వేముల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై ..
27,28న విజయవాడలో మహాధర్నా
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 27, 28 తేదీలలో విజయవాడలో జరుగు మహా ధర్నాల జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన బుక్ లెట్ విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బిజెపి సర్కార్ కార్మికులు కర్షకులు ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశంలో వ్యవసాయరంగాన్ని పరిరక్షించేందుకు, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు తగినన్ని నిధులు కేటాయించి ఆదుకోవాలని రైతాంగం ఒక వైపు పోరాటం చేస్తుంటే మరోవైపు బిజెపి సర్కార్ వ్యవసాయాన్ని పూర్తిగా కార్పోరేట్ కంపెనీల కట్టబెట్టాలని చూస్తోందన్నారు. రైతులకు ఇచ్చే రాయితీలను ఒక ప్రణాళిక బద్ధంగా కోతలు విధిస్తూ, విత్తనాలు ఎరువులు పురుగుమందుల ధరలు అమాంతం పెంచి పండించిన పంటకు మాత్రం డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ఒక్కొక్కటిగా సబాలంగా మార్పు చేసి కార్మికులను దోపిడీ చేసేందుకు యాజమాన్యాలకి అనుకూలమైన చట్టాలను తీసుకువచ్చిందన్నారు. లాభాలు గడించిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తుందన్నారు. సంపద సృష్టిలో భాగస్వామ్యం అవుతున్న శ్రామిక వర్గాన్ని దోపిడీ చేసి సంపన్న వర్గానికి దోచుపెట్టే విధాన రూపకల్పన చేస్తోందన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకించే రాష్ట్రాలపై స్వతంత్ర దర్యాప్తు సంస్థలైన సిబిఐ ఈడిలను ఉసిగొల్పి రాజకీయ స్వార్థానికి అడుగడుగునా వాడుకుం టున్నారన్నారు. బిజెపి అప్రజాస్వామిక చర్యలను లోతుగా విశ్లేషించే మీడి యాపై తప్పుడు కేసులు నమోదు చేసి నిరంకుశత్వానికి పాల్పడుతోం దన్నారు. ఈ నేపథ్యం లో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిం చాలని, వ్యవసాయ రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, పండించిన పంటలు అమ్ముకునే వరకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, వ్యవసా యంత్రాలపై, ఎరువులు విత్తనాలు పురుగుమందులపై రాయితీ పెంచాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు పునరుద్ధరించాలని, కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన వెనుకబడిన ప్రాంతాల నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపు జరగాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు వ్యతిరేకమైన చట్ట సవరణలు తక్షణ ఉపసంహరించు కోవాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి నిధులు ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే విధానానికి స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పని దినాలను పెంచి పని గంటల విధానాన్ని తీసుకురావాలన్నారు. ప్రజలు ప్రజా సమస్యలు పక్కకు నెట్టి ప్రజల మధ్య వైశాల్యాలు రెచ్చగొట్టే బిజెపి మతతత్వ విధానాలకు నిరసనగా ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో జరుగు మహాధర్నా జయప్రదం చేయాలని వారి సందర్భంగా కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం.వి సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు ఎస్ శివశంకర్ రెడ్డి, బాల చంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి, కొండయ్య, గురయ్యా, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయండి

విశాలాంధ్ర- చెన్నూరు : హౌసింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చిన్నవారి కల్లా లబ్దిదారులకు గృహాలు అందేలా చూడాలని ఎంపీపీ చీరల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని కనపర్తి లేఅవుట్లో జగనన్న కాలనీకి సంబంధించి గృహ నిర్మాణాలపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కనపర్తి లేఅవుట్లలో నిర్మించే జగనన్న గృహ నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు వేగవంతం చేయాలని తెలిపారు. దీనికి సంబంధించిన హౌసింగ్ అధికారులు ఎప్పటికీ కప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టు తెప్పించుకొని పనులను వేగవంతం చేసే దిశగా చూడాలని తెలిపారు. ఇప్పటికే ఆలస్యం అయిందని ఇకమీదట అలాంటి అలసత్వం లేకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కనపర్తి జగనన్న లేఔట్లలో ఇప్పటికీ 670 పక్కా గృహాలలో 93 గృహాలకు స్లాపులు వేయడం జరిగిందన్నారు. అలాగే 352 గృహ నిర్మాణాలకు సంబంధించి స్లాబ్ లెవల్‌కు గోడలు వచ్చాయని తెలిపారు, అదేవిధంగా 218 ఇండ్లకు సంబంధించి బేస్ మట్టాలు పూర్తయ్యాయని ఇవన్నీ కూడా జనవరి ఫిబ్రవరి కల్లా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు కాంట్రాక్టర్ కూడా పనులు వేగవంతం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మేనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని వాటిపై చర్య లు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలకు నిలయంగా ఉన్న కడప జిల్లాలో ఫీజుల దోపిడీనే కాకుండా కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు పరీక్ష ఫీజులో కూడా విద్యార్థుల నుండి దోపిడీ చేయడం బాధాకరమన్నారు. పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 125 రూపాయలయితే కానీ జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు పదవ తరగతి పరీక్ష ఫీజును ఒక విద్యార్థితో 800 నుంచి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభం మొదటిలోనే విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్కూల్,టెక్నో సి బ్యాచ్ ఐకాన్, కొస్పర్క్ లాంటి కోర్సుల ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు దోపిడీ చేశారు. మళ్ళీ ఇప్పుడు పరీక్ష ఫీజులో కూడా ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే మూడు రెట్లు ఎక్కువ వసూలు చేయడానికి తప్పుపట్టారు తక్షణమే ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే మూడు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు లేని పక్షంలో డిఇఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి.అరుణ్ కే శంకర్, నగర నాయకులు ఆకిరానందు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఎన్నుకోవడం జరిగింది. నూతన గౌరవ అధ్యక్షులుగా వి.రామలింగారెడ్డి అధ్యక్షులుగా ఎల్లారెడ్డి జనరల్ సెక్రెటరీగా ఎన్.రాజేంద్ర ట్రెజరర్‌గా చెన్నయ్య వైస్ ప్రెసిడెంట్ గా సి సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా కొండారెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని రామలింగారెడ్డి తెలిపారు. జనరల్ సెక్రెటరీ ఎన్ రాజేంద్ర ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మా భవన నిర్మాణ కార్మిక సంఘం అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం తరఫున ఏ విధమైన సహాయ సహకారాలను అందడం లేదని మా కార్మికులకు చాలామందికి పక్కా గృహాలు లేవని మా భవన నిర్మాణ సంఘమునకు సొంత భవనం లేదని ప్రభుత్వం చొరవ చూపి మా సంఘమునకు స్థలం కేటాయించి మా సంఘము అభివృద్ధికి తోడ్పడాలని కోరారు ఇంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, మేయర్ సురేష్ బాబులు మాపై దయవుంచి మాకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గత ప్రభుత్వంలో ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు ద్వారా డబ్బు వచ్చేదని ఈ ప్రభుత్వంలో అటువంటిది లేకపోవడంతో మా భవన నిర్మాణ కార్మికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా ఆర్.జయరాం రెడ్డి, డి.రామయ్య, రమణయ్య, మేస్త్రీలు బి.శీను, విశ్వనాథ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన టీపీఓ



విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీ పట్టణ ప్రణాళికా విభాగం అధికారినిగా శుక్రవారం శారద బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇది వరకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం పదోన్నతిపై ఆమెను ఇక్కడికి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన శారద కమీషనర్ పగడాల జగన్నాథ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

ఆరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర-కొండాపురం: ఆరెస్ట్ లతో ఉద్య మాలను ఆపలేరని సిపిఐ మండల కార్యదర్శి మనో హర్ బాబు పేర్కొ న్నారు. శుక్రవారం జిల్లా పర్యటన లో భాగంగా పులివెందులలో ఉన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని కలిసి గండికోట ప్రాజెక్ట్ మొదటి విడత 14 గ్రామలకు ఇవ్వాల్సిన 3,25,000 లతో పాటు ఆర్అండ్ఆర్ కాలనీలలో సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వాలని భావించిన సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ను కొండాపురం పోలీస్ లు ఆరెస్ట్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరితే అధికారులు అరెస్ట్ చేయడం దారుణం అని వివరించారు.

పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు పొందండి

విశాలాంధ్ర-లింగాల: రైతులకు సంబంధించిన ఈ క్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రాలు పొందాలని వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలం మురారిచింతల, ఇప్పట్ల గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో శుక్రవారం రైతులకు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఈ పంట ద్వారా వారి పంటలను నమోదు చేసుకున్న రైతులు ఆయా ఆర్‌బికెలకు వెళ్లి వారి పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని కోరారు. ధ్రువీకరణ పత్రాల ద్వారా ఏఏ సర్వే నంబర్ల ద్వాదా ఎంత విస్తీర్ణంలో నమోదైన విషయం తెలుస్తుందన్నారు.

ముస్లిం, మైనార్టీల ద్రోహి సీఎం జగన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లిం, మైనార్టీలకు తీరని అన్యాయం, ద్రోహం చేశారని ముస్లిం మైనార్టీల ద్రోహి అని రాజంపేట అసెంబ్లీ టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు నాగూర్ వీరభద్రుడు అన్నారు. రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బత్యాల చెంగలరాయుడు ఆదేశాల మేరకు సిద్ధవటం మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి దశరధ నాయుడుల ఆధ్వర్యంలో శుక్రవారం మాధవరం 1 గ్రామ పంచాయతీలోని బూత్ నంబర్ 32, మాధవరం 1 నందు చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం" ను ప్రజల్లోకి తీసుకొని పోయి చంద్రబాబుని గెలిపించ వలసిందిగా టీడీపీ శ్రేణులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు రంజాన్‌తోఫా, దుల్హన్ పథకం, ముస్లిం మైనార్టీ పెళ్లికానుక, మైనార్టీ కార్పొరేషన్‌లో నిధులు సమకూర్చేవారని నేడు ఈ పథకాలు ముస్లిం మైనార్టీలకు వర్తించడం లేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ 7 ఇంచార్జి, మైనారిటీ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, బూత్ 36 ఇంచార్జి, ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రటరీ ఖాదర్ బాషా, గ్రామ కమిటి ప్రధాన కార్యదర్శి పెగడ హరిప్రసాద్, యువ నాయకులు బషీర్, తెలుగు యువత మామిళ్ళ మురళి, తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక మార్పులు జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-పులివెందుల: వివిధ రంగాలల్లో విప్లవాత్మక మార్పులు ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని వైసీపీ విద్యార్థి విభాగపు అధ్యక్షుడు వెన్నపూస రామ లక్ష్మణ్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లా పులివెందుల పర్యటన నిమిత్తం విచ్చేసిన సీఎం జగన్‌ను ఆయన పట్టణంలోని శిల్పారామంలో గురువారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా రామలక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరహాలోనే సీఎం జగన్ విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ విషయమై విద్యారంగంలో తీసుకొచ్చిన మార్పుల వల్ల విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు కలిగిస్తున్నాయన్న సంగతి సీఎంకు వివరించానన్నారు. వివిధ కార్యక్రమాలల్లో పాల్గొంటూ రామలక్ష్మణ్‌రెడ్డి అందిస్తున్న సేవలను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు సీఎంకు వివరించారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి తనను అభినందించారని, ముమ్ముందు ఇదే తరహాలో మరిన్ని సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని జగన్ సూచించినట్లు రామలక్ష్మణ్‌రెడ్డి వెల్లడించారు.

తెలుగు భాషోద్ధారకుడు సిపి బ్రౌన్: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాష నేర్చుకొని, తెలుగు నిఘంటువును రచించి, వేమన పద్యాలను సేకరించి తెలుగు బషోద్ధారకుడిగా ఖ్యాతి పొందారని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీపీఎస్సీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం సి పి బ్రౌన్ 225 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున సిపి బ్రౌన్ భారత్ లో నివాసము అంటూ తెలుగు భాష నేర్చుకున్నారన్నారు. ఈ క్రమంలో కడపలో ఒక ఇల్లు తీసుకొని తెలుగు భాష నేర్చుకున్నారన్నారు. అనంతరం ఆయన తెలుగు భాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తులసి రెడ్డి వెల్లడించారు. తిరిగి ఆయన లండన్ వెళ్లిన తర్వాత అక్కడి విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్ గా పనిచేశారన్నారు. ఆయన జ్ఞాపకార్థం స్వర్గీయ జానమద్ది హనుమంత శాస్త్రి కడపలో బ్రౌన్ గ్రంథాలయము ఏర్పాటు చేశారన్నారు. బ్రౌన్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బ్రౌన్ తెలుగు భాష దేశోద్ధారకుడు అయితే ముఖ్యమంత్రి జగన్ తెలుగు భాష విధ్వంసకుడు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, ఉత్తన్న, రామకృష్ణ, అమర్ తదితరులు పాల్గొన్నారు.

రైళ్లు నిలుపుదల చేయాలి: టీడీపీ

విశాలాంధ్ర-కొండాపురం: కొండా పురంలోని రైల్వే స్టేషన్ నందు బ్రిటీష్ కాలం నుండి ప్యాసెంజర్ రైళ్లు అన్ని నిలిపి రైలుకు నీరు నింపేవారు. నీటి వసతి పుష్కలంగా ఉండడంతో ప్రతి రైలు ఆపడంతో ప్రయాణికుల అవసరాలు తీరేవి. దీనితో రైలులో ప్రయాణం చేయడా నికి కూడా అనువుగా ఉండడంతో ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉండడం తో రైల్వే ఆదాయం కూడా బాగా ఉండేది. కరోనా కాలంలో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి. రైళ్ళ పునరుద్దరణ తరువాత రైళ్లు నిలపకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు పేర్కొన్నారు. గతంలో నిలుపుదల చేసే ప్రతి రైలు ఆపాలని కోరుతూ దక్షణ మధ్య రైల్వే డివిజన్ మేనేజర్ సత్య శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం పైన చాలా సార్లు అధికారులకు అఖిల పక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశామని, నిరసనలు, నిరాహార దీక్షలు చేశామని వివరించారు. అధికారులు మాత్రం పరిశీలిస్తా%శీ% అని చెప్పుతున్నారే తప్ప న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. వెంటనే రైళ్లు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముని ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం జగన్, ఎమ్మెల్యే రవిరెడ్డికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చింతకొమ్మదిన్నె మండల ప్రచార కమిటీ చైర్మన్ ఎస్ మొహిద్దిన్ భాష, వైఎస్ఆర్సిపి మైనార్టీ కన్వీనర్ హజరత్ అలీ, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ సత్తార్, చైర్మన్ ఎస్ మొహిద్దిన్ భాషలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కడప నగరంలోని జిల్లా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఏ రాజకీయ నాయకులు కూడా మా గురించి గానీ మా అవసరాల గురించి గానీ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మా సమస్యలు అయినటు వంటి ఆజాద్ నగర్ లో షాదీ ఖానా, కబరస్తాన్‌లు కావాలని కమలాపురం ఎమ్మెల్యే రవి రెడ్డిని కోరమన్నారు. ఆయన మా మనవి ఆలకించిన మాకు స్థలం ఏర్పాటు చేసి వాటిని నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేశారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీ నాయకులు మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి సిరాజ్, షేక్ మహబూబ్ బాషా, జునైద్ అలీమ్ ఖాన్, మున్నాభాయ్, సయ్యద్ షామీర్, ఎస్. షావిలి, ఎస్.రఫీ, ఎస్.సద్దాం, ఎస్.అమీన్‌పీర్, సర్దార్, సయ్యద్ మౌలాలి, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ ప్రాంతాలతో పాటు కమలాపురం, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సమయంలో ఆయా సబ్‌స్టేషన్లలో మరమ్మత్తు పనులు, విద్యుత్ తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మల తొలగించడం వంటి పనులు చేపడుతామని ఆయన వివరించారు. విద్యుత్ సరఫరాలో కలుగు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంప్



విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం నాడు స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు మల్లేష్, సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులందరికీ బ్లెడ్ గ్రూపింగ్, హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇలాగే చాలామంది విద్యార్థులకు స్కాబిస్ ఉన్నట్లు గుర్తించి తగు మందులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనంత పద్మ మూర్తి,హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్ రమణమ్మ పవన్ కళ్యాణ్,ల్యాబ్ టెక్నీషి యన్ రమణకుమార్, హెల్త్ అసిస్టెంట్లు మాధవ నాయుడు, వెంకటసుబ్బయ్య,ఏ ఎన్ఎం జోష్న,ఆశ వర్కర్లు భారతీ,మల్లేశ్వరి, లలితమ్మ,అటెండర్ సుధీర్ , విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు (సర్పంచ్) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 3వ సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే)కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. అలాగే సచివా లయ ఉద్యోగులు, లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సచివాలయ పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ వినని.. చూడని విప్లవాత్మక పాలనతో సీఎం జగన్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలను అందజేశారన్నారు. అలాగే ఎలాంటి అవినీతికి తావివ్వకుండా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో లబ్ధిదారని ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన అందిస్తున్న ఘనత సిఎం జగన్ దేనన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపా ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని పేర్కొన్నారు. గత పాలక ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపలేదని, సిఎం జగన్ ప్రజా సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పాలన అందిస్తున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టి అనేక సంక్షేమ హామీలు చెప్పిందని, వాటి అమలుకు గాలికి వదిలేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్ల కాలం చెప్పిన హామీలన్ని నెరవేర్చడమే కాకుండా చెప్పని అనేక హమీలను కూడా అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు లబ్ధిపొందారని, తిరిగి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మణిగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, వార్డు సభ్యుడు మోహన్ పవార్, సచివాలయ కన్వీనర్ బాబా ఫక్రుద్దీన్, గృహసారథులు రామ్మోహన్ రెడ్డి, గంగరావు, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

సచివాలయం ఏఎన్ఎమ్స్‌కు షోకాజ్ నోటీసులు సమంజసం కాదు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యదర్శులకు దాదాపు 45మందికి పూర్ పర్ఫామెన్స్ పేరుతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి షోకాజ్ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని అనేక ఆన్ లైన్ యాపులతో, వివిధ రకాల సర్వేల పేరుతో ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం అధికారులు కృషి చేయాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 60 రోజులుగా జగనన్న సురక్ష పథకం సర్వేలు చేసి ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతానికి కృషి చేసిన సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు (ఏఎన్ఎమ్స్) గర్భవతుల సేవలు ఆర్.సి. హెచ్ పోర్టల్ నుండు అప్డేట్ చేయలేదని కారణంతో ఏకంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదన్నారు సచివాలయ ఆరోగ్య కార్యదర్శులకు ఆన్ లైన్ యాపులు తగ్గించి, పనిభారం తగ్గించాలని, రోజుకు మూడుసార్లు బయోమెట్రిక్ విధానం తొలగించాలని, నెట్ వర్క్ సమస్యలు పరిష్కరించాలని అనేక దఫాలుగా అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.ఒకేసారి అనేక సర్వేలు, ప్రభుత్వ కార్యక్రమాలు ఒకేసారి చేయడం సాధ్యం కాదన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయండి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు అన్నమయ్య జిల్లాలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుండి ముఖ్యమంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శులు రేవు ముత్యాలరాజు మరియు ప్రద్యుమ్న పిఎస్ లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుంచి ప్రారంభించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాల్సిన తీరుపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో ఐదు స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో గ్రామ/వార్డు స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 15న ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, 20న ఆన్లైన్ రిజిస్ట్రేషన్ మొదలవుతుందన్నారు. 21న గ్రామ వార్డు సచివాలయం మండల నియోజకవర్గ స్థాయిలలో కిట్లు పంపిణీ చేయాలన్నారు. 25 నుంచి వాలంటీర్లు ఇంటింటి సర్వే చేయాలన్నారు. తదుపరి డిసెంబర్ 15న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాయచోటి స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, డీఈఓ శ్రీరాం పురుషోత్తం, జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ మనోహర్ రాజు, జిల్లా హెడ్ కోచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు కిసాన్ డ్రోన్ టెక్నాలజీ ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వ్యవసాయ రైతులు కిసాన్ డ్రోన్ టెక్నాలజీ ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఓబనపల్లి -1 రైతు భరోసా కేంద్రం వద్ద కిసాన్ డ్రోన్ వినియోగం పై గరుడ కంపెనీ వారి అధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు.డ్రోన్ టెక్నాలజీ ద్వారా క్రిమిసంహారక మందులను,ఎరువులను తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు అందించవచ్చున్నారు.దినసరి కూలీలు సమస్యలు ఉండవన్నారు.గరుడ కంపెనీ టెక్నికల్ మేనేజర్ దిలీప్ కిసాన్ డ్రోన్ పద్ధతిని సులభ పద్ధతిలో వివరించారు.వ్యవసాయ సహాయ సంచాలకులు కె.కవిత మాట్లాడుతూ 10 నిమిషాలలో ఒక ఎకరాకు మందులు పిచికారీ చేయవచ్చున్నారు.రోజు 25 ఎకరాలకు పిచికారీ చేసుకోవచ్చున్నారు.వ్యవసాయ శాఖ అధికారి జి.సుధాకర్ మాట్లాడుతూ 5 మంది రైతులు గ్రూపు గా ఏర్పడి 10 లక్షలు విలువ చేసే డ్రోన్ టెక్నాలజీ కెమెరా లను అగ్రికల్చర్ లేదా డిప్లొమా ఉన్న వారికి పైలెట్ గా ఎంచుకున్నట్లైతే 50 శాతం రాయితీ,ఇతరులకుఅయితే 40 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు.మామిడి, బొప్పాయి పంటలపై డ్రోన్ టెక్నాలజీ ద్వారా మందులను పిచికారి చేయడం జరిగిందన్నారు.ఉద్యానశాఖ అదికారి ఎం.వెంకటభాస్కర్, వ్యవసాయ శాఖ అధికారులు మల్లిక,కె.శ్రీకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో దిగ్విజయంగా కొనసాగుతున్న పవన్ అన్న ప్రజా బాట

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని బలిజిపల్లి, నూనె వారి పల్లి గ్రామంలో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం 124వ రోజు పవనన్న ప్రజా బాటకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేతకు పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి జనసేన పార్టీని అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి, గోపి,నారా కిషోర్, చౌడయ్య, జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులను ఆదేశించారు. 127 రైల్వేకోడూరు (ఎస్సీ) రిజర్వుడు నియోజకవర్గంలో ఓటర్లు ఓటు వేయడానికి రానివ్వకుండా అడ్డంకులు సృష్టించే వారిపై ముందు జాగ్రత్తగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని పరిశీలించాలన్నారు. ఎలక్షన్ కు విఘాతం కలిగించే అసాంఘిక శక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్లకు పోలింగ్ బూత్ ఏర్పాటు పై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. తుది ఓటర్ జాబితా ప్రచురించే 5 జనవరి 2024 నాటికి ఇపి రేషియో, జెండర్స్ రేషియో సరి చేయాలని ఆదేశించారు. 2 ,3 డిశంబర్ 2023 న పోలింగ్ బూతుల వారీగా 2024 సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఇఆర్ఓ) వి.మల్లిఖార్జున రెడ్డి, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి బి. రామమోహన్ (ఏఇఆర్ఓ), ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు ఎ.శిద్దేశ్వరరావు, మండల సర్వేయర్ సుదర్శన్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ నేత నల్లారి కిషోర్ గెలుపుకు కృషి

విశాలాంధ్ర-పీలేరు:-రాజంపేట పార్లమెంట్ పరిధి లోని ఏడు నియోజకవర్గంల ఎస్.సి. ఎస్.టీ. మైనారిటీ.బి.సి అనుబంధం సంఘాల సమావేశం పార్లమెంట్ ప్రసిడెంట్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో మదనపల్లి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ ఓటర్ ఎన్రోల్మెంట్ పైన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం రాజంపేట్పార్లమెంటప్రసిడెంట్ రమణన్నా పీలేరునియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రసిడెంట్ ఆగస్త్యా పీలేరు మండల ఎస్. సి సెల్ ప్రసిడెంట్ సరిమడుగు సుభాష్.. పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి కప్పరం చంద్రయ్య పీలేరు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడరేవుపల్లి చంద్రన్న..ఎస్టీ సెల్ వర్మ కలికిరి అశోక్ . అగస్త్యా సుభాష్ మాట్లాడు తూ పీలేరు నియోజకవర్గం లో అనుబంధ సంఘాల ను సమన్వయపరిచి వైసీపీ అరాచకాలను ప్రజలకు తెలియజేసి నల్లారి కిషోర్ గెలుపునకు కృషి చేస్తామ్మన్నారు.

వై ఎపి నీడ్ జగన్

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలంలో శుక్రవారం గుండ్లూరు మరియు అద్దెవారిపల్లి నందు వై ఎపి నీడ్ జగన్ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది ఈ కార్యక్రమం కలికిరి మండలం ఎంపీడీవో గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం గురించి ప్రతి ఇంటిలో 15 నిమిషాలు ఉండి వివరించాలని వాలంటీర్లకు , గృహ సారధులు రథసారధులకు సూచించడం జరిగినది. ప్రతి ఇంటికి దాదాపు 50 వేల నుంచి 11 లక్షల వరకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, కలిగిరి మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ రెడ్డప్ప, అద్దివారిపల్లి సర్పంచ్ గంగయ్య, ప్రదీప్ రెడ్డి, రానాక్ బాషా, లక్ష్మీదేవి, నాగరాజ, శ్రీకాంత్, కాలికిరి వార్డ్ నెంబర్ ఖాదర్బాషా ,విశ్వనాథ, యూత్ లీడర్ శామీర్ ఖాన్,గృహ సారధులు పాల్గొనడం జరిగింది.

మహిళలకు రాజకీయాల్లో అగ్రపీఠం ఇచ్చింది జగనన్నే: మంత్రి ఉషశ్రీ చరణ్

అభివృద్ధిలో తంబళ్లపల్లె నెంబర్ వన్.. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి
అశేష జనవాహిని మధ్య తంబళ్లపల్లెలో సామాజిక సాధికార యాత్ర గ్రాండ్ సక్సెస్
బీసీలను గొర్రెలు అని అవమానించిన వ్యక్తి చంద్రబాబు.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్‌లి
రాష్ట్రంలో సామాజిక అభివృద్ధి విజయ యాత్ర.. మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్ సీపీ నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్ర గ్రాండ్ సక్సెస్ అయ్యింది. అశేష జనవాహినితో బస్సు యాత్ర సాగింది. బస్సు యాత్రలో భాగంగా మొదట తంబళ్ల పల్లె నుంచి మెలకల చెరువు రైల్వే స్టేషన్ వరకు 1000 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కు నివాళ్లు అర్పించిన అనంతరం ప్రారంభమైన బస్సు యాత్ర రైల్వే జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్దకు చేరుకుంది. శుక్రవారం నాడు సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన బస్సు యాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వంలో ఏం జరగలేదో చెప్పమంటే నోరు ప్రతి పక్షం కూడా ఆలోచించి మాట్లాడుతుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర బడుగు వర్గాల విజయ యాత్ర అని సీఎం జగన్ బస్సు యాత్రలో లేకపోయినా ఆయన సైనికులే విజయ యాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు.

మహిళలకు రాజకీయాల్లో అగ్రపీఠం ఇచ్చింది జగనన్నే: మంత్రి

చంద్రబాబు ఎన్ని మోసాలు చేసినా మీ కుటుంబంలో మంచి జరిగుంటే మాత్రమే మన పార్టీకి ఓటెయ్యాలని చెప్పే సీఎం జగన్ లాంటి నాయకులు మరెక్కడా లేరని మంత్రి ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. మహిళలను కార్పొరేషన్ చైర్మన్లు చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. బీసీలను ఓటర్లుగా చంద్రబాబు చూస్తే.. సీఎం జగన్ మాత్రం నాయకులుగా చూశారని, మార్చారని పేర్కొన్నారు. మనకోసం పనిచేసిన జగన్ మళ్లీ గెలిపించుకోవడం మన బాధ్యత అని ప్రజలకు సూచించారు.

బీసీలను అవమానించిన చంద్రబాబు: ఎమ్మెల్యే అనిల్

చంద్రబాబును స్థానిక ఎన్నికల్లో సొంత జిల్లా చిత్తూరు ప్రజలే తిప్పికొట్టారని, ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు మైనార్టీలంతా కలిసి సాధారణ ఎన్నికల్లో తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి అనిల్ కుమార్ పేర్కొన్నారు. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ యాత్రలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ఓటేసి మనం మళ్లీ వెనక్కి వెళ్దామా.. మన జగన్ కు ఓటేసి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుకెళ్దామా అని ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు.

చంద్రబాబుది అక్రమ సంపాదన:ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

సమాజంలో తరతరాలుగా వెనకబడిన తరగతులకు ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత, అభివృద్ధి కల్పించిన ఏకైక సీఎం జగన్ అని ఎమ్మెల్సీ కుంభారవిబాబు పేర్కొన్నారు. వెనబడిన కులాలు నాకు ఓటు మాత్రమే వేయాలని చంద్రబాబు ఆలోచిస్తే ఓటేసిన వాళ్లు పదవులు, సంక్షేమం, అభివృద్ధి అందుకోవాలనే ఆలోచించే వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. మనకు రాజకీయ సాధికారత కావాలంటే మన కోసం నిలబడే ముఖ్యమంత్రినే గెలిపించుకుందామని సూచించారు. మన ఓట్లతో గెలిచిన చంద్రబాబు రూ. 6 లక్షల కోట్ల అక్రమార్జన చేశారని విమర్శించారు. చంద్రబాబు వైపు పెత్తం దారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉంటే సీఎం జగన్ వైపు పేదలు ఉన్నారని పేర్కొన్నారు.

ఇది మైనార్టీల ప్రభుత్వం:మంత్రి గుమ్మనూరు

బడుగు బలహీన వర్గాలకు బీసీల్లోని 139 వర్గాలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారని, మనల్ని మంత్రి, ఎమ్మెల్యేలుగా చేసి.. సంక్షేమం హక్కుగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనే అని మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సామాజిక సాధికార యాత్రలో మంత్రి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు అండగా ఉంటూ.. చిన్న పరిశ్రమల నుంచి అదానీ డేటా సెంటర్ వరకు రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఓ వైపు సంక్షేమం.. మరో వైపు అభివృద్ధే లక్ష్యంగా మన ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక లబ్ధి చేకూరుస్తూ అభినవ అంబేద్కర్, వాల్మీకి అని మంత్రి పేర్కొన్నారు.

మనమే జగనన్న సైనికులం:ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రస్తుతం రాష్ట్రంలో సామాజిక సాధికార యాత్ర చేస్తోంది జగనన్న కాదు ఆ జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొంది ఆయన కోసం పెత్తందారులపై యుద్ధం చేసేందుకు సిద్ధమైన నాయకులు మాత్రమే అని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పేదలకు కనీసం ఇంగ్లీష్ మీడియం చదువులు ఇవ్వాలన్న ఆలోచన కూడా చేయలేదని మండిపడ్డారు. దేశంలోనే పేదోడి పిల్లల విద్య, వైద్యానికి ఇంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం ఎక్కడా లేదని ఇది కాదా రాష్ట్రాభివృద్ధికి బాటలు వేయడం అని ప్రశ్నించారు. పెత్తందారులపై యుద్ధంలో జగనన్న సైనికులుగా నిలబడి 175 కు 175 సాధించి తీరుతాం అని తంబళ్లపల్లెలో జరిగిన సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభలో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పేర్కొన్నారు.

స్కిల్ కాలేజీలతోనే యువత నైపుణ్యాభివృద్ధి

విశాలాంధ్ర-మదనపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్రెడ్డి గురువారం రాజంపేటలోని ఏపీ స్కిల్ కాలేజ్ భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీని సందర్శించారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని క్రమశిక్షణ మరియు పట్టుదలతో సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నైపుణ్యాన్ని అందిస్తూ నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా మార్చాలన్నారు. భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ సీఐ ఎన్. వి రమణా రెడ్డి మాట్లాడుతూ సెంటర్ ప్రతి విద్యార్థికి శిక్షణ మరియు ఉద్యోగ కల్పన పై 100% గ్యారెంటీ ఇచ్చారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థులకు ఐటీ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై కొన్ని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కడప జేడీఎం వేణుమాధవ్ , అన్నమయ్య డిఎస్డివో హరికృష్ణ , ఏపీ ఎస్ఎస్డిసి విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద వంట పాత్రలు పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లె మండలం లోని 86 స్కూళ్లకి పౌర సరఫరాల వాహనం ద్వారా వంట పాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ పాత్రలను మండల రెవెన్యూ అధికారి తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి మరియు మండల విద్యా శాఖ అధికారి రవి నాయక్, మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జయన్న మరియు ఉపాధ్యాయులు మరియు వీఆర్వో రవి అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమం లో మండల సీఆర్పీలు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు తెలుగు పండుగలు పై అవగాహన పెంచుకోవాలన్నారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు సాంప్రదాయ సాంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో వైస్ ప్రిన్సిపల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి పురోభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు సార్ అధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ పురోభివృద్ధికి కృషి చేద్దాం అని తెలుగుదేశం పార్టీ మైనార్టీ మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం పేర్కొన్నారు.శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో మిని మహానాడులో ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకువద్దామన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను, ప్రజలను అప్యాయంగా పలకరించి టిడిపి కరపత్రాలు పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువద్దామని పిలుపు నిచ్చారు. రాష్ట మహిళా నాయకురాలు నారా భువనేశ్వరికి, నారా బ్రాహ్మణికి అండగా నిలబడదామన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన భాధ్యత మన మన అందరిపైనా ఉందన్నారు. టిడిపిలోనే మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు అందరం కలిసి కట్టుగా సమన్వయంతో పని చేసి పార్టీని బలోపేతం చేద్దామన్నారు. భవిష్యత్తుకు బాబు గ్యారంటీ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

జగన్‌ను ఆశీర్వదించి రుణం తీర్చుకుందాం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ఆశీర్వదించి మరోసారి రుణం తీర్చుకుందామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.శుక్రవారం పుల్లంపేట మండలంలోని కోనయ్యగారిపల్లి మెయిన్ విలేజ్ లోని హరిజనవాడ, అరుంధతివాడ లలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీను వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారని కొనియాడారు.ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఎ ప్రభుత్వం ప్రవేశపెట్టని వివిధ రకాల సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారని కొనియాడారు.వైసిపి సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ పిచ్చిరెడ్డి, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఓ రఘురాం, కామాక్షి,మణి, మల్లికార్జున రెడ్డి,మాల వేల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి మదన్, బికె మణి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి నూతన అన్నమయ్య జిల్లాఅధ్యక్షునిగా ఎన్నిక కాబడిన శ్రీ మంద నరసింహులుని ఆపస్‌లక్కిరెడ్డిపల్లె మండల కార్యవర్గం వీరి విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగినది. రాష్ట్ర నాయకత్వం చేత సేవా దృక్పథం గుర్తింపు పొంది జిల్లా నాయకత్వానికి ఎనలేని కృషి చేశారని ఈ సమావేశంలో ప్రశంసించడం జరిగినది. సమావేశాన్ని ఉద్దేశించి మంద నరసింహులు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల సర్వీస్ పరమైన కార్యక్రమాలలో కృషి చేస్తానని పరిష్కారం పరిష్కారం కానీ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్తానని అందరికీ అందుబాటులో ఉంటానని మీరు నా వెన్నంటి ఉండి నాకు ఇంత ప్రోత్సాహం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి నాగులయ్య ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు కోశాధికారి ఎం మల్లయ్య,జిల్లా నాయకులు కే నరసింహులు, పి బాలరాజు ,సాయిచరణ్ యాదవ్, శ్రీనివాసులు ,మనోహర్ ,బి రామాంజనేయులు, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నదీమ్ అహ్మద్ నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర: వాల్మీకిపురం:ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్గా రెండోసారి నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నదీమ్ అహ్మద్ నియామకం పట్ల రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం హర్షం వెలిబుచ్చారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీమ్ అహ్మద్ సారథ్యంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఉర్దూ భాషాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తామని అన్నారు.

ఈ క్రాపింగ్ నమోదు రైతులు ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి

విశాలాంధ్ర-రామాపురం: రైతులు ఖరీఫ్ లో సాగుచేసిన పంటలను ఈ క్రాపింగ్ చేయించుకున్న రైతులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల నుండి ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్టపల్లి రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను ఈ క్రాపింగ్ నమోదు చేయించుకొని ఆర్ బి కే సిబ్బంది నుండి ధ్రువీకరణ పత్రమును తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆర్బికెలో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు బ్లాకులో ఎరువులు కొని నష్టపోకుండా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి ఏడి జయరాణి. మండల వ్యవసాయ అధికారిని నాగమణి.మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెద్ద రెడ్డి. ఆర్ బి కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఫిరోజ్ ఖాన్

విశాలాంధ్ర-గుర్రంకొండ: వైఎస్ఆర్సిపి తంబళ్ళపల్లి మైనార్టీ నాయకులు ఫిరోజ్ ఖాన్ అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ముస్లింల సంప్రదాయం ప్రకారం సాల్వ్ కప్పి సత్కరించారు వైయస్సార్సీపి పార్టీకి విజయానికి అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో తంబాలపల్లి ఎమ్మెల్యే ద్వారకారెడ్డికి పాల్గొన్నారు.

మీట్స్ కళాశాలలో ఇంటర్ షిప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగములో చివరి సంవత్సరము చదువుతున్న గాయత్రి ప్రియా మరియు సుశీంద్ర రెడ్డి లకు బెంగళూరు లోని జయప్రీత కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఇది కాలిఫోర్నియాలోని డబ్లిన్‌లో గల ప్రవా కన్సల్టింగ్ ఇంక్ ప్రధాన కార్యాలయం యొక్క అనుబంధ సంస్థ వారు ఇంటెర్షిప్ మరియు ఉద్యోగ అవకాశం కలిపించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. వీరు 2024 ఫిబ్రవరీ వరకు ఇంటెర్షిప్ లో పాల్గొంటారని వీరికి నెలకు 15000 చెప్పున అందజేస్తారని, బి.టెక్ కోర్స్ పూర్తి అయిన తరువాత ఉద్యోగం లో చేరుతారని ఆయన అన్నారు. కోర్స్ పూర్తయిన వెంటనే ఉద్యోగం లో కొనసాగుతారని ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

ఉపాధి పనులపై పర్యవేక్షణ ఉండాలి

రూ 92 వేలు రికవరికి ఆదేశాలు

విశాలాంధ్ర-గాలివీడు:ఉపాధి హామీ పనులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఉపాధి హామీ అధికారులు సూచించారు. గాలివీడు మండలంలో 2022-23 లో మొత్తం 1724 పనులకు గాను సుమారు రూ 12 కోట్ల 2 లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు వారు తెలిపారు.2022-23వరకు ని ర్వహించిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 1724 పనులు జరిగాయని, అందులో కూలీలకు 12కోట్ల 2లక్షల 22వేల 790 రూపాయలు చెల్లించినట్లు, రూ.96 వేల 723 రూపాయల రికవరీ కి ఆదేశించినట్లు వారుతెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రికార్డులను సరిగ్గా నిర్వహించాలని, జాబ్‌కార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అన్నా రు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ,వైస్ ఎంపిపి వైకాపా మండల కన్వీనర్ యదు భూషణ్ రెడ్డి, ఎంపీడీఓ శేకర్ నాయక్ మండల ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డి ఈ ఈ సురేంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.33/11 కె.వి లైన్స్ కు సమీపంలో ఉన్నటువంటి రాజంపేట టౌన్,బ్రాహ్మణ పల్లి, తాళ్ళపాక, కొండ్లో పల్లి, పి వి జీ పల్లి, దొండ్లో పల్లి, రెడ్డి పల్లి, పత్తలూరు, బావికాడ పల్లి, కొండూరు, పెనగలూరు, బెస్తపల్లి, టి. జీ. పల్లి, మందరం సబ్ స్టేషన్ మరియు వీటి పరిది లో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 09.00 నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు.

ఏఐటీఎస్ లో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట:నేటి సమాజంలో విద్య ఒక బలమైన ఆయుధం. దీనిని ఉపయోగించి దేశ భవిష్యత్తును చక్కదిద్ద వచ్చు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేటలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కళాశాల టచ్ స్టోన్ విభాగం వారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఇన్నోవేటీవ్ లర్నింగ్ ఫర్ ఏ సస్టెయనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఎన్ సుష్మిత, బిటెక్ తృతీయ సంవత్సరం (ఏఐడీఎస్), ప్రథమ బహుమతిని గెలుపొందగా, టి రమ్యకళ, ఎంసీఏ మొదటి సంవత్సరం ద్వితీయ బహుమతి గెలుపొందగా, టీకే పద్మినీ, ఎంబీఏ ప్రథమ సంవత్సరం తృతీయ బహుమతిని గెలుపొందారు. విజేతలకు కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఆజాద్ దేశ ప్రథమ విద్యామంత్రిగా విద్యారంగంలో కీలక నిర్ణయాలు తీసుకొని దేశ భవిష్యత్తుకు బంగారు పునాదులు వేశారని, విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి దేశ పురోగతికి తోడ్పడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యను తన ప్రథమ కర్తవ్యంగా భావించి వారి జీవితాలను మార్చుకోవాలని, దేశ అభివృద్ధికి తనవంతు సాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, హెచ్అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పి విజయ్ కుమార్, అధ్యాపకులు ప్రతిభచాటిన విద్యార్థులను అభినందించారు.

పాస్ పోర్ట్ పోయినది

కోడూరు వెంకటసుబ్బమ్మ భర్త కోడూరు హరిబాబు అనే నాయొక్క L 8899337 నంబరు గల పాస్ పోర్ట్ పుత్తన వారి పల్లి నుండి పుల్లంపేట కు ఆటోలో 1-11-2023న వస్తుండగా మార్గ మధ్యంలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో క్రింది నెంబర్లకు సమాచారం అందించగలరని మనవి.

ఫోన్ :7095896598